ప్రజాశక్తి

మంగళవారం 10 జనవరి 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అరెస్టుల పర్వం

కార్మికురాలిని అరెస్టు చేస్తున్న పోలీసులు

- మున్సిపల్ కార్మికుల పట్ల కర్కశంగా వ్యవహరించిన పోలీసులు
- పలువురికి గాయాలు
- సమస్యలను పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెకు సిద్ధం : సిఐటియు నేతల హెచ్చరిక, నేడు నిరసనలకు పిలుపు
- అక్రమ అరెస్టులను ఖండించిన సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ ఆదేశాలతో విశాఖలో మళ్లీ పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. జివిఎంసిలో 482 పోస్టుల్లో మున్సిపల్ కార్మికుల వారసులను నియమించాలన్న ప్రధాన డిమాండ్‌తో సోమవారం జివిఎంసి కార్మికులు ఒక్కరోజు టోకెన్ సమ్మెకు దిగారు. దీనిలో భాగంగా మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించేందుకు తరలిరాగా పోలీసులు ఎక్కడికక్కడ వచ్చిన వారిని వచ్చినట్లే అరెస్టులు చేశారు. కెజిహెచ్ వద్ద, కలెక్టరేట్ ఆవరణలో ఉన్న కార్మికులను, ఇతర మార్గాల గుండా వస్తున్న కార్మికులను బలవంతంగా ఈడ్చుకు వెళ్లి వ్యాన్లలో ఎక్కించారు. ఆ సమయంలో పోలీసులతో కార్మికులు పెనుగులాటకు సిద్ధపడగా పలువురు గాయపడ్డారు. అరెస్టు చేసిన వందలాది మందిని పోలీస్ బ్యారెక్స్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు జి.సుబ్బారావు, అధ్యక్షులు టి.నూకరాజు, కార్యదర్శి ఉరుకూటి రాజు, నాయకులు ఎస్.రమణ, జె.నాయుడు, ఎం.ఈశ్వరరావు, పి.అప్పలరాజు, ఆదినారాయణ, ఎస్.గణేష్, మీనాక్షి, సత్యవతి, మహేశ్వరి, ఒ.అప్పారావు తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా కుమార్, వెంకట రెడ్డి, నూకరాజు, మిగతా 2లో..

కుమార్‌ను అరెస్టు చేసి వ్యాన్‌లో తరలిస్తున్న పోలీసులు

సమీక్షా సమావేశానికి హాజరైన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న మంత్రి రజని

వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీల భర్తీ

- కెజిహెచ్‌లో సేవలు అభినందనీయం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి రజని

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైద్య ఆరోగ్య శాఖలో పూర్తి స్థాయిలో ఖాళీల భర్తీకి చర్యలు చేపడుతున్నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని తెలిపారు. సోమవారం ఉదయం విశాఖలోని వీఎంఆర్‌డిఎ ఎరీనాలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్‌టి.కృష్ణబాబుతో కలిసి విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతా రామరాజు, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, విలేజ్ హెల్త్ క్లినిక్స్, అర్బన్ హెల్త్ క్లినిక్స్, వెక్టర్ కంట్రోల్ హైజీన్ మెజర్స్, ఎపిడమిక్ డిసీజ్ సర్వేలన్స్, ఎన్‌సిడి సర్వే, ముఖ హాజరు విధానం, హై రిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్ ట్రాన్స్‌పోర్టేషన్, డ్రగ్స్, సర్జికల్ బడ్జెట్ కేటాయింపు, ఎన్‌యుహెచ్‌ఎం, ఆర్‌సిహెచ్ నమోదు, ప్రసవాలు, జెఎస్‌వై చెల్లింపులు, రక్తహీనత తదితర అంశాలపై సమీక్ష చేపట్టారు. అనంతరం మంత్రి రజని మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రక్రియను ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వైద్యాధికారులు, సంబంధిత సిబ్బంది ప్రణాళికాబద్ధంగా, బాధ్యతాయుతంగా చేపట్టి ప్రజారోగ్య ప్రతిష్ఠతకు పాటుపడాలన్నారు. పిహెచ్‌సి స్థాయిలో మిగతా 2లో..

లోపలి పేజీల్లో..

- వైసిపి పాలనతో ఎపికి చీకటి రోజులు
- 'ప్రత్యేక హోదా'పై కొరవడిన చిత్తశుద్ధి
- 'బాబు, పవన్ భేటీతో జగన్‌కు బిపి'
- సమస్యలపై '108' ఉద్యోగుల ధర్నా

కార్మికుల సమ్మెతో..

అధికారుల ఇళ్లకు నీరు బంద్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : గత ఏడాది మార్చి 22న జరిగిన నీటి సరఫరా కార్మికుల ఒప్పందం అమలు చేయని కారణంగా సోమవారం గాజువాక నుంచి గోస్తనీ వరకు, టిఆర్‌ఎస్ కాంప్లెక్స్‌లో నీటి పంపులు నిర్వహించే కార్మికులు స్వచ్ఛంధంగా మెరుపు సమ్మెకు దిగారు. జివిఎంసి మేయర్, కమిషనర్, కలెక్టర్ ఇళ్లకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో అధికారులు దిగివచ్చారని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మీడియాకు తెలిపారు.ఈ నెల 12న ఒప్పందం అమలు కోసం కమిషనర్‌తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని రాత పూర్వక హామీ పత్రం నీటి సరఫరా విభాగం సూపరింటెండెంట్ కెవియన్.రవి ఇవ్వడంతో సమ్మె విరమించినట్టు తెలిపారు. 1979 తరువాత నగరానికి నీటి సరఫరా బంద్ చేయడం.. ఇదే మొదటిసారని అన్నారు. సమస్యలు మిగతా 2లో..

పోలీసు శాఖలో బదిలీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలువురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సిపి సిహెచ్.శ్రీకాంత్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ద్వారక సబ్ డివిజన్ క్రైమ్‌లో పనిచేస్తున్న బి.రమణమూర్తిని మహారాణిపేట లా అండ్ ఆర్డర్‌కు, మహారాణి పేట లా అండ్ ఆర్డర్‌లో పనిచేస్తున్న జి.సోమశేఖర్‌ను అరిలోవ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా ప్రస్తుతం సిటీ విఆర్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.రమేష్‌ను సైబర్ క్రైమ్ స్టేషన్‌కు, సైబర్ క్రైమ్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎన్.సాయిని నార్త్ ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేశారు. సిటీ విఆర్‌లో పనిచేస్తున్న పి.శోభన్ బాబును హార్బర్ లా అండ్ ఆర్డర్ స్టేషన్‌కు, నార్త్ సబ్ డివిజన్ ట్రాఫిక్‌లో పనిచేస్తున్న టివి.విజయ్ కుమార్, అరిలోవ లా అండ్ ఆర్డర్‌లో పనిచేస్తున్న టి.ఇమ్మానియేల్ రాజులను సిటీ విఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

జనం గజగజ

మంట కాగుతున్న నగర వాసులు

- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- విశాఖ ఏజెన్సీలో ఒక డిగ్రీ నమోదు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉమ్మడి విశాఖ జిల్లాలో చలి తీవ్రత గడచిన నాలుగు రోజులుగా కొనసాగుతోంది. ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. జనం చలితో గజగజలాడుతున్నారు. రోజు కూలీలు, దూర ప్రాంతాలకు పనులపై వెళ్లేవారు పెరుగుతున్న చలి దెబ్బకు గురౌతున్నారు. ఇళ్లల్లో పనిచేసుకునే వారికి ఈ చలి తీవ్ర ఆటంకంగా మారింది. నగరంలో పనులు మానుకునేవారు, చలితో బాధపడే వారు పలుచోట్ల దర్శనమిస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటలైనా సరే సూర్యుడు కనిపించకపోవడం, మంచు తెరలతో ఆకాశం కప్పబడి ఉండడంతో జీవన శైలిలో జనం మార్పులు చేసుకోవాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. డిసెంబరులో పెద్దగా చలి ప్రభావం కనిపించలేదు. జనవరి మొదలైన నాలుగు రోజుల తర్వాత చలి పంజా విసరడం ప్రారంభించింది. ఇంకా పెరిగే అవకాశాలే ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు తాజాగా చెబుతున్నారు. సోమవారం విశాఖ నగరంలో 18.7 డిగ్రీలు నమోదైంది. ఈ రోజు సాధారణ ఉష్ణోగ్రత 20.7 ఉండాలి. కేవలం 2 డిగ్రీలే తగ్గినా చలి మోతాదుతో జనం విలవిలలాడారు. పొగమంచు నగరంలో పలుచోట్ల దట్టంగా కురుస్తోంది. సాగర తీర ప్రాంతాలన్నీ ఉదయం 8 గంటల వరకూ మంచుతో కప్పబడి ఉంటున్నాయి. మాధవదార, వన్ టౌన్ ఏరియాలోనూ ఇదే పరిస్థితి కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. పోర్టు ఏరియా ప్రాంతాల్లో ఒకవైపు పొగమంచు.. మరోవైపు కాలుష్యం, దుమ్ము, ధూళితో ప్రజలు తీవ్ర శ్వాస సమస్యలతో సతమతమవుతున్నారు. గతేడాది డిసెంబరు వరకూ చలికాలం వాతావరణం ఎక్కడా అనిపించలేదు. కొత్త సంవత్సరం ప్రారంభం కాగానే చిన్నగా చలిగాలులు వీచాయి. ప్రస్తుతం చల్ల చల్లగా వీధులు, ప్రాంతాలూ మారిపోయాయనే చెప్పొచ్చు.

ఏజెన్సీలో అత్యల్ప స్థాయికి ఉష్ణోగ్రతలు

పాడేరు ఏజెన్సీలో చలి పూర్తిస్థాయిలో పంజా విసురుతోంది. గిరిజన ప్రజలకు చలి అలవాటుగా మారినా ఈ ఏడాది మరింతగా ఉష్ణోగ్రతలు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

అరెస్టుల పర్వం

రాజు మాట్లాడుతూ ఖాళీ పోస్టుల్లో కార్మికుల వారసులను నియమించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న మున్సిపల్ కార్మికుల ఆరోగ్యాలను, సంరక్షణను ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. సచివాలయ వ్యవస్థను పెట్టి ఒక కార్మికునిపై ఎనిమిది మంది సూపరవైజింగ్ చేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. డెత్, సిక్, లాంగ్ ఆబ్సెంట్ పోస్టుల కారణంగా 482 ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. కోవిడ్‌తో అనేక మంది చనిపోయారన్నారు. ఈ పోస్టులను వారి వారసులతో నింపాలని రెండేళ్లుగా దరఖాస్తు చేసుకున్నా, వాటిని నింపకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. కార్మికుల డబ్బులతోనే చీపుర్లు, పారలు, షూలు, కొబ్బరినూనెలు వంటి సేఫ్టీ పరికరాలు, పనిముట్లు కొనుక్కుంటున్నారని తెలిపారు. వారికిచ్చే హెల్త్ అలవెన్సు, జీతాలను నెలల తరబడి పెండింగ్‌లో పెడుతున్నారని అన్నారు. ఇంజినీరింగ్ విభాగాల్లో పనిచేసే కార్మికులకు ఆప్కాస్ జీతాలు కాకుండా కలెక్టర్ జిఒ వేతనం ఇచ్చి సరిపుచ్చుకోవడం సరైందికాదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులపై పనిభారం పెంచడం, ఉన్న కార్మికులను తగ్గించడం వంటి చర్యలకు పూనుకుంటోందని అన్నారు.

నిర్బంధాన్ని ఆపి, సమస్యలను పరిష్కరించండి : సిపిఎం

మున్సిపల్ కార్మికులపై అక్రమ నిర్బంధాలు ఆపి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. సిఐటియు జిల్లా నాయకులు, మున్సిపల్ కార్మికులను కలెక్టరు ఆఫీసుకు వెళ్లనీయకుండా అక్రమ అరెస్టులు చేయడాన్ని ఖండించారు. కార్మికుల ప్రజాతంత్ర హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

నేడు నిరసనలకుసిఐటియు పిలుపు

మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టులు దుర్మార్గమని సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.కృష్ణారావు ఒక ప్రకటనలో మండిపడ్డారు. కలెక్టరేట్ వద్దకు శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వెళ్ళిన నేతలను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేయించి పోలీసు బేరక్స్‌లో నిర్బంధించడం తగదన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ మంగళవారం అన్ని వార్డుల్లో, పని ప్రదేశాల్లో ఉదయం 6 గంటలకు నిరసనలు తెలియజేయాలని, ఉదయం 10.30 గంటలకు జగదాంబ సెంటర్‌లో జరిగే నిరసనలో కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

జనం గజగజ

దిగజారే పరిస్థితులు ముందున్నట్లు తెలుస్తోంది. దలాపల్లి, చింతపల్లి, పాడేరు, అరకుల్లో జీరో డిగ్రీలకు వెళ్లిపోయే పరిస్థితులు లేకపోలేదు. ప్రస్తుతం జి.మాడుగుల, హుకుంపేట, జికె.వీధి, చింతపల్లి, డుంబ్రిగుడ, అరకు, పాడేరు, తదితర అన్నిచోట్లా సాధారణ ఉష్ణోగ్రతలు 26 నుంచి 29 డిగ్రీల వరకూ నమోదు కావాల్సి ఉండగా గడచిన కొద్ది రోజులుగా అత్యల్పంగా నమోదవుతున్నాయి. మరీ అత్యల్పంగా సోమవారం జి.మాడుగులలో 1.9 డిగ్రీలు నమోదైంది. చింతపల్లిలో ఈ నెల 8న 1.5 డిగ్రీల సెల్షియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా, 9న సోమవారం 2.0 డిగ్రీలు నమోదైంది. హుకుంపేటలో 2.3, జికె.వీధిలో 2.6, డుంబ్రిగుడలో 3.2, అరకు లోయలో 3.2, పాడేరులో 3.6 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి.

వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీల భర్తీ

మౌలిక సదుపాయాలను పెంచినందున గర్భిణుల ప్రసవాలు అక్కడే జరిగేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు. కెజిహెచ్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకుగాను జిల్లా కలెక్టర్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి.కృష్ణబాబు మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద ప్రాణానికి వైద్యం కొరత రాకూడదన్న సహృద్భావంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య, ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. విద్య, వైద్య రంగంలో ఆంధ్రప్రదేశ్‌ని మొదటి స్థానంలో నిలపడం ముఖ్యమంత్రి లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ ఆధారిత హాజరు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.

నీరు బంద్

నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కారంకాకపోతే పండగ తరువాత నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. సోమవారం జరిగిన సమ్మెకు నీటిసరఫరా విభాగపు నాయకులు శంకర్‌రెడ్డి, చలపతి, వెంకటరావు, సత్యనారాయణ, చినబాబు, అనిల్‌కుమార్ నాయకత్వం వహించారు.

'ప్రత్యేక హోదా'పై నాయకుల్లో కొరవడిన చిత్తశుద్ధి

దీక్షలకు మద్దతు తెలిపిన లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎపికి ప్రత్యేక హోదా సాధించడం పట్ల నాయకుల్లో చిత్తశుద్ధి లేదని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి.లక్ష్మీనారాయణ అన్నారు. విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు సోమవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. .దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనూ, అవసరమైనప్పుడు రాజకీయ పార్టీలు ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతున్నాయని చెప్పారు. 14వ ఆర్థిక సంఘం ఏర్పడిన తర్వాత ప్రత్యేక హోదా ఇవ్వడం వీలుకాదని కేంద్ర ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి ఆర్.మణినాయుడు, రాష్ట్ర కన్వీనర్ కెవివిబి.ప్రసాద్, జిల్లా కన్వీనర్ ఎస్.నాగూర్, రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ సీతల్ మదన్, ఎన్‌వి.భాస్కర్, పివి.రామారావు పాల్గొన్నారు.

వైసిపి పాలనతో ఎపికి చీకటి రోజులు

ప్రజాశక్తి- కలెక్టరేట్: వైసిపి ప్రభుత్వం రావడంతోనే రాష్ట్రంలో చీకటి రోజులు ప్రారంభమయ్యాయని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ నేత చింతా మోహన్ ఆరోపించారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ జిఒ1 జారీతో వైసిపి ప్రభుత్వ బండారం బయటపడింది అన్నారు. లీటర్ పెట్రోల్ ధర రూ.100 దాటిన రోజు నుంచే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పతనం ప్రారంభమైందన్నారు. 2024లో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు వచ్చేది లేదన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే ఉండాలంటే కేంద్రంలో బిజెపి పోవాలన్నారు. పేదల బాధలు రాసే పరిస్థితి లేనంతగా పత్రికాస్వేచ్ఛ హరించిపోయిందన్నారు. తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న వంటి సమర్థులైన నాయకులు లేకపోవడమే ఉత్తరాంధ్ర వెనకబాటుతనానికి కారణమన్నారు. సమావేశంలో గొంప గోవిందరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రూపకర్త ఎన్‌టిఆర్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పేద, బలహీన వర్గాల వారిని ఆదుకోవడం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు అని టిడిపి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆయన బాటలో అన్ని పార్టీలూ నడవాల్సిన అవసరముందన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 9 తమకు చాలా ప్రాముఖ్యమైన రోజని అన్నారు. ఇందిరా గాంధీ వెంట ముఖ్య నాయకురాలు ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆమెకు చెందిన కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి కాంగ్రెసేతర తొలి ముఖ్యమంత్రిగా ఎన్‌టి రామారావు 1983 జనవరి 9న ప్రమాణ స్వీకారం చేశారని చెప్పారు. తెలుగు వారికి జరుగుతున్న అవమానాన్ని వ్యతిరేకిస్తూ ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టారన్నారు. ఎక్కువ మంది యువతకు అవకాశం ఇచ్చిన నాయకుడన్నారు. మునసబులు, కరణాలు, పటేల్ పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారన్నారు. సమావేశంలో పార్టీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత పాల్గొన్నారు.

'బాబు, పవన్ భేటీతో జగన్‌కు బిపి'

ప్రజాశక్తి - కలెక్టరేట్ : చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీతో తాడేపల్లిలో సిఎం జగన్‌కి బిపి పెరిగిందని టిడిపి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆరోపించారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందు ముందు బాహుబలులు చాలా మంది చంద్రబాబును కలుస్తారని, అప్పుడు జగన్‌కు హార్ట్ అటాక్ వస్తుందని తెలిపారు. దర్శకుడు రాం గోపాల్ వర్మ మద్యం మత్తులో ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చిరు ధాన్యాలతో ఆరోగ్యం సాధ్యమని చిరు ధాన్యాల స్వతంత్ర శాస్త్రవేత్త ఖాదర్ వలి అన్నారు. గాదిరాజు ప్యాలెస్ వద్ద జరుగుతున్న ప్రకృతి రైతుల మేళా చివరి రోజు సోమవారం నిర్వహించిన సదస్సులో అయన మాట్లాడారు. దేశంలో చిరు ధాన్యాలు పెంచే వారి సంఖ్య పెరిగిందన్నారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన జెడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వివి.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. విభిన్న రంగాలలో ప్రముఖులకు అవార్డులు అందజేశారు.

అమర్‌నాథ్ అనుచరునిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : తనను బెదిరించిన మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అనుచరుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా ఇంతవరకూ పోలీసులు సరైన చర్య తీసుకోకపోవడం పట్ల తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయమై సోమవారం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్‌కు రామ్ మరోసారి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అనుచరుడిని అంటూ ఒక వ్యక్తి ఫోన్ చేసి దుర్భాషలాడి బెదిరించారన్నారు.

పోలీస్ స్పందనకు 40 ఫిర్యాదులు

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ: పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన స్పందనలో 40 ఫిర్యాదులు వచ్చాయి. ఎడిసిపి (అడ్మిన్) ఎంఆర్‌కె.రాజు పాల్గొని వినతులు స్వీకరించారు. సిపి శ్రీకాంత్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఫిర్యాదుదారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. తగు చర్యలకు సంబందిత అధికారులకు వెంటనే తగు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో సిపితోపాటు డిసిపి, ఎడిసిపిలు, ఎసిపి, అన్ని పోలీస్‌స్టేషన్ల సిఐలు, ఎస్ఐలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

వాణిజ్య సముదాయాలకు నేడు వేలం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విఎంఆర్‌డిఎచే నూతనంగా నిర్మించబడిన వాణిజ్య సముదాయాలు, దుకాణాలు, టియు-142 మ్యూజియంలోగల సావనీర్ దుకాణానికి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి వేలం పాట నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 15/2020 IN O.S.51/2020
బిట్వీన్
గుమ్మాల నగేష్ **...పిటీషనర్/ప్లెయింటిఫ్**
అండ్
ములక నానిబాబు వగైరాలు
..రెస్పాండెంట్స్/డిపెండెంట్స్
టు 1వ రెస్పాండెంటు/డిపెండెంట్ :-
ములక నానిబాబు S/o అప్పారావు, హిందూ, వయసు 50సం.లు, M.I.G-2, S-3, బ్లాక్ నెం. 34, విశ్వేశ్వరయ్యనగర్, శ్రీనగర్ దగ్గర, గాజువాక విశాఖపట్నం-26
పై నెంబరు ఐ.ఏ.లో కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున సదరు కోర్టువారు మీ హాజరు నిమిత్తం **18-01-2023** తేదీకి వాయిదావేయున్నారు. కావున ఆ రోజు **ఉ॥10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు ఐ.ఏ. తీర్మానించబడును.
సి.హెచ్.ఎస్.ఎస్. రామచంద్రరావు
ఎం. పైడిరాజు,
అడ్వకేట్స్,
అనకాపల్లి

మహారాజశ్రీ అనకాపల్లి 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S 51/2020
బిట్వీన్
గుమ్మాల నగేష్ **...ప్లెయింటిఫ్**
అండ్
ములక నానిబాబు వగైరాలు
..డిపెండెంట్స్
టు రెస్పాండెంటు :-
ములక నానిబాబు S/o అప్పారావు, హిందూ, వయసు 50సం.లు, M.I.G-2, S-3, బ్లాక్ నెం. 34, విశ్వేశ్వరయ్యనగర్, శ్రీనగర్ దగ్గర, గాజువాక విశాఖపట్నం-26
పై నెంబరు దావాలో కోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున సదరు కోర్టువారు మీ హాజరు నిమిత్తం 18-01-2023 తేదీకి వాయిదావేయున్నారు. కావున ఆ రోజు ఉ॥10.30ని॥లకు మీరు స్వయంగా గాని లేదా లాయరుగారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమందు పై నెంబరు దావా తీర్మానించబడును.
సి.హెచ్.ఎస్.ఎస్. రామచంద్రరావు
ఎం. పైడిరాజు,
అడ్వకేట్స్,
అనకాపల్లి

మహారాజశ్రీ అనకాపల్లి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA 549/2022 IN O.S 20/2019
బిట్వీన్
గేదెల సత్యారావు వగైరాలు
...పిటీషనర్స్/ప్లెయింటిఫ్స్
అండ్
గేదెల వెంకట్రావు వగైరాలు
..రెస్పాండెంటు/డిపెండెంట్స్
టు 10వ ప్రపోజ్డ్ పార్టీ/డిపెండెంట్ :-
నరము రజిని w/o సుదాకర్, వయస్సు 45సం.లు, నివాసం HIG 216, సెక్టార్ IV, MVP కోలనీ, విశాఖపట్నం.
పై నెంబరు దావాలోని 3వ ప్రతివాది గేదెల బాబూరావు చనిపోయినందున అతని స్థానంలో మిమ్ములను, పై దావాలో పార్టీగా చేర్పించమని కోరుచూ పై పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్ యందు కోర్టు వారు పంపిన నోటీసులు మీరు అందుకోనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **23-01-2023 తేదీకి వాయిదా** వేసి యున్నారు. కావున ఆరోజు **ఉ.10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమందు పై పిటీషన్ తీర్మానించబడును.
కడిమిశెట్టి లక్ష్మి
అడ్వకేటు, అనకాపల్లి
సెల్ : 9246625674

IN THE HON'BLE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1727/2021
Between:
State Bank of India, R.A.C.P.C-II
Murali Nagar Jn., Visakhapatnam, ...Plaintiff
And:
Sri S.A.E.M. Pillai . . . Defendant
SUMMONS
To,
The Defendant:
Sri Samuel Alexander Emmanuel Manavalan Pillai,
S/o. Manikyam Krishnaswamy Pillai, Hindu, aged around 48 years, working as Chief Goods Supervisor, East Coast Railway, Visakhapatnam. Residing at Q.No.5/D, Type-III, East Coast Railway, Quarter, Vadlapudi, Visakhapatnam-26.
Please take notice that the above suit filed by the plaintiff Bank against you for recovery of suit amount of **Rs.1,67,211/-.** No.of times your summons returned to the Hon'ble Court. Then the Hon'ble Court was pleased to ordered notice to you through this publication. Therefore you are hereby summoned to appear before the Hon'ble Court in person or through a Pleader duly instructed on **24-01-2023 at 10:30 A.M** if you failed to appear before the Hon'ble Court on that day the matter will be heard in your absence and necessary orders will be pronounced, against you.
B. JAYAVARDHAN,
Advocate & Notary
Visakhapatnam-16,Cell:9440590258

IN THE HON'BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P. 158/2021 in O.S.893/2009
Between:
Md. Hussain Khan ...D.Hr/Plaintiff
And:
M. Srinivasa Rao ...J.Dr/Defendant
NOTICE
To,
J.Dr/Defendant:
Meesala Srinivasa Rao,
S/o. late Suryanarayana, Hindu, aged about 47 years, Working as Fitter, Grade-III, TXR, O.H.C., CME Department, E.No.175340, Visakhapatnam Port Trust, Visakhapatnam-35
R/at D.No.36-84-6, Vivekananda Veedhi, Visakhapatnam.
Please take notice that the above named D.Hr/Plaintiff has instituted the above E.P.158/2021 against you and the matter coming for your appearance and the same stands posted to **27-01-2023,** on that day at **10:30 A.M** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, ex-parte.
TELU JAGADESWARA RAO,
Advocate, Visakhapatnam,
Cell: 8143888573

పారిశుధ్య కార్మికుల టోకెన్ సమ్మె

మధురవాడలో నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-యంత్రాంగం

కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వానికి, యూనియన్‌కు మధ్య జరిగిన ఒప్పందాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ జివిఎంసి ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు సోమవారం టోకెన్ సమ్మె నిర్వహించారు.

తగరపువలస : జివిఎంసి ఒకటో జోన్ పారిశుధ్య కార్మికులు యూనియన్ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన స్థానిక యూనియన్ కార్యాలయం నుంచి వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ, హెల్త్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు, రక్షణ

తగరపువలసలో ర్యాలీ చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పరికరాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జోన్ కార్యదర్శి రవ్వ నరసింగరావు, నాయకులు సురేష్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గాజువాక: గాజువాక జోన్‌లోని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న పారిశుధ్య, నీటిసరఫరా, యుజిడి, వెటర్నరీ, ఇంజినీరింగ్, క్లాప్ డ్రైవర్స్ తదితర కార్మికులు విధులు బహిష్కరించారు. చెత్త తరలించే క్లాప్ వ్యానులు యార్డుకే పరిమితమయ్యాయి. మధ్యాహ్నం వరకు తాగునీటి పంపు వాల్స్ బంద్ చేశారు. ఈ నెల 12వ తేదీన చర్చలకు ఆహ్వానించినందున సాయంత్రం నుంచి పలుచోట్ల నీటిని సరఫరాచేశారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు వెళ్లే పర్మిషన్ లేదంటూ యూనియన్ గాజువాక జోన్ ప్రధాన కార్యదర్శి గొలగాని అప్పారావును గాజువాక పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

పిఎం పాలెం : జివిఎంసి జోన్-2 మధురవాడ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ కార్యదర్శి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలు, క్లాప్ వాహన డ్రైవర్లకు రూ.18,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు, విద్యుత్, యుజిడి, నీటి సరఫరా కార్మికులకు రిస్క్ అలవెన్సు ఇవ్వాలని, వారసత్వ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సి.హెచ్.శేషు, జి.విజయ్, పి.జాన్, బి.నర్సింగరావు, కె.అర్జునమ్మ, ఎస్.చిన్నాబాబు, కె.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులపై ఖండన

ఉక్కునగరం : వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, నమ్మి రమణ తీవ్రంగా ఖండించారు. కనీస వేతనం రూ.18 వేలు, సర్వీసులో ఉంటూ మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి, రిటైర్డ్ అయిన కార్మికులకు పెన్షన్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని న్యాయమైన డిమాండ్లు అడగటం తప్పా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలకు స్వస్తి చెప్పకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.

నేరాలు ఘోరాలు

ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-రావికమతం:మండలంలోని చినపాచీల ఆంజనేయ స్వామి ఆలయంలోని హుండీని ఆదివారం రాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. సోమవారం ఉదయం ప్రజలు, నిర్వాహకులు ఆలయంలో పరిశీలించగా హుండీ కనిపించక పోవడంతో ఆందోళనకు గురయ్యారు. గుర్తుతెలియని వ్యక్తులు హుండీని దొంగిలించి గుమ్మాలపాడు సమీపంలో నగదును చోరీకి పాల్పడ్డారు. ఈ విషయమై నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా తుమ్మలచెరువు చెరువు గట్టు పక్కన తుప్పల్లో హుండీ ఉన్నట్లు గుర్తించి నిర్వాహకులకు అందజేశారు.సుమారు రెండు లక్షల రూపాయల వరకు నగదు ఉండవచ్చని గ్రామస్తులు అంచనా వేస్తున్నారు.

20 కిలోల గంజాయి స్వాధీనం - ఒకరు అరెస్ట్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నం రైల్వేస్టేషన్, సులబ్ కాంప్లెక్స్ ఆటో పార్కింగ్ వద్ద గంజాయి అక్రమ రవాణ సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఏసిపి త్రినాథరావు ఆధ్వర్యంలో నాలుగవ పట్టణ పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించి 20కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఛత్తీస్‌గఢ్, రాయపూర్‌కు చెందిన మహ్మద్ యాసిన్‌ను విచారించగా అతని నుంచి గంజాయి పట్టుబడింది. ఈ సందర్భంగా సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని, నిందితుడిని నాలుగవ పట్టణ పోలీసులకు తదుపరి చర్యలకు అప్పగించినట్లు ఏసిఐప త్రినాథరావు తెలిపారు.

కలెక్టర్ మల్లికార్జునకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని వినతి

ప్రజాశక్తి - ఆరిలోవ : ప్రభుత్వ భూముల్లో నివాసముంటూ జిఒ 296 ద్వారా చంద్రన్న పట్టా పొందిన వారికి ఉచితంగా రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని కోరుతూ విశాఖ కలెక్టర్ మల్లికార్జునకు తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యాన టిడిపి నాయకులు సోమవారం స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్న సమయంలో 2016, 2017 సంవత్సరంలో జిఒ 296 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసం ఉండే సుమారు 10 వేల మందికి చంద్రన్న పట్టాలు మంజూరు చేశారని, ఆ జిఒ ప్రకారం పట్టాలు మంజూరు చేసిన రెండేళ్ళ తరువాత రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని ఉందని తెలిపారు. పట్టాలు మంజూరు చేసి ఐదేళ్ళు గడిచినా నేటికీ రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించలేదని చెప్పారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. దీనిపై నాలుగు వారాల్లోగా రిజిస్ట్రేషన్ చేయాలని జిల్లా కలెక్టర్, రిజిస్ట్రార్‌కు కోర్టు ఆదేశాలు జారీ చేసిందని, దాన్ని అమలుచేయాలని కోరారు. వినతి అందజేసిన వారిలో కార్పొరేటర్లు మద్దిల రామలక్ష్మి, గొలగాని మంగవేణి, టిడిపి నాయకులు బుడుమూరు గోవిందు, ఒమ్మి అప్పలరాజు, మద్దిల రాజశేఖర్, పొత్రకండ ధర్మారావు, గాడు అప్పలనాయుడు, గాడి సత్యం, తదితరులు ఉన్నారు.

గురుకుల విద్యార్థులపై చర్యలు

ప్రజాశక్తి - ఆరిలోవ : శ్రీకృష్ణాపురం సాంఘిక సంక్షేమ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త రూపావతి సోమవారం సందర్శించారు. ఆదివారం గురుకుల పాఠశాలలో విద్యార్థుల మధ్య జరిగిన కొట్లాట విషయమై ఆరాతీశారు. కొట్లాటకు దారితీసిన పరిస్థితులను ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్‌ను, సిబ్బందిని, విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వివాదానికి సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు, సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ అధికారులకు అందిస్తున్నట్లు చెప్పారు. కొట్లాటకు బాధ్యులైన విద్యార్థులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. బాధ్యులైన విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి వారికి పిల్లలను అప్పగించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తిరిగి ఇటువంటి పరిస్థితులు తలెత్తకుండా చూసేందుకు అన్ని చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

నృత్యం చేస్తున్న విద్యార్థిని

డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎస్‌విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మంజుల ఆధ్వర్యాన భోగి, సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. ముగ్గుల పోటీలు నిర్వహించారు. పతంగులు ఎగుర వేశారు. అనంతరం సీనియర్ విద్యార్థులు, మొదటి ఏడాది విద్యార్థులకు ఆహ్వానం పలికారు. ఫ్రెషర్స్ డే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

అప్పన్నను దర్శించుకున్న విదేశీయులు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నను స్పెయిన్, యూరప్, అమెరికా దేశాలకు చెందిన 50 మంది సోమవారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఎఇఒ నరసింహరాజు సాదరంగా స్వాగతం పలికి స్వామి దర్శనం కల్పించారు. వీరు 62వ గురుపూజోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చి స్వామిని దర్శించుకున్నారని ఎఇఒ తెలిపారు. వీరితోపాటు గురుపూజోత్సవాల డైరెక్టర్ రవిశంకర్ ఉన్నారు.

పక్కాగా నిఘా : సిఐ రమేష్

ప్రజాశక్తి-మధురవాడ : సంక్రాంతికి ఎక్కువ మంది నగరం విడిచి సొంతూళ్లకు వెళ్తున్న నేపథ్యంలో నగరంలో పక్కాగా నిఘా పెడుతున్నట్లు పిఎం.పాలెం నేర విభాగం సిఐ రమేష్ తెలిపారు. సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్ల భద్రత విషయం మరచిపోవద్దని సూచించారు. చిల్లర దొంగతనాలు సైతం జరక్కుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే అప్రమత్తమై సమాచారం ఇవ్వాలని కోరారు. దొంగతనాల నివారణలో భాగంగా కాలనీల్లో ఫ్లెక్సీలు, ఆటోల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇంటికి తాళం వేసి వెళ్లే స్థానికులకు విలువైన ఆభరణాలు, వస్తువులను బ్యాంక్ లాకర్లలో లేదా నమ్మకమైన వ్యక్తుల వద్ద ఉంచుకోవాలని, అపార్టుమెంట్లతోపాటు విద్యాసంస్థలు, బ్యాంకుల వద్ద పగలు రాత్రి కాపలా ఉండేలా భద్రతా సిబ్బందిని నియమించుకోవాలని, నివాసాల్లో పనికి ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులను చేర్చుకొనే విషయంలో మెలకువలు పాటించాలని, ఇళ్లను అద్దెకిచ్చేటప్పుడు, వాచ్‌మెన్‌లను నియమించే టప్పుడు వారి పూర్తి చిరునామా, ధ్రువపత్రాలను సేకరించాలని సూచించారు. ఎక్కువ రోజుల పాటు ఊరెళ్లే సమయంలో పక్క నివాసితులతో పాటు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కాలనీల్లో అనుమానితులు తిరిగితే 0891 272333 (పిఎం.పోలీస్ స్టేషన్), సిఐ (8331041672), ఎస్ఐ 9440904314 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని స్టేషన్‌కు సమాచారం అందిస్తే అక్కడ ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని సిఐ రమేష్ తెలిపారు.

సమస్యలపై వినతులు

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న మంగమ్మ తదితరులు

7వ వార్డులో..

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 7వ వార్డు పరిధిలో ఉన్న పలు సమస్యలపై కమిషనర్ రాజాబాబుకు కార్పొరేటర్ పిళ్లా మంగమ్మ వినతిపత్రం సోమవారం అందించారు. మిధిలాపురి వుడాకాలనీలో డ్రైనేజీ సమస్య, వార్డు పరిధిలో పలు చోట్ల వీధి దీపాలు లేవని, కాలనీలో పార్కులను అభివృద్ధి చేయాలని కోరుతూ టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్లా వెంకట్రావు, ఫ్లోర్ ఇన్‌ఛార్జి పీలా శ్రీనివాస్‌తో కలిసి వినతిపత్రం అందించారు.

మూడో వార్డులో ..

భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకు టిడిపి నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. మినీ క్రికెట్ స్టేడియంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఓపెన్ జిమ్‌ను వినియోగంలోకితేవాలని, ప్రతి రోజూ తాగునీరు సరఫరా చేయాలని వినతిలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మాజీ కౌన్సిలర్ సి.హెచ్.రమణ, నాయకులు ఎం.సంజీవకుమార్, కె.అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు. జోనల్ కమిషనర్‌ను సన్మానించారు.

రెండో వార్డులో..

తగరపువలస : రెండో వార్డు పరిధి ఆదర్శ నగర్‌లో రోడ్డుకు అడ్డంగా ఉన్న పలు విద్యుత్ స్తంభాలు తొలగించాలని కోరుతూ జివిఎంసి కమిషనర్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (విపత్తుల శాఖ) రాష్ట్ర ఉపాధ్యక్షులు శీరపు రామలక్ష్మి సోమవారం వినతిపత్రం అందజేశారు. జివిఎంసి క్లాప్ వాహనం, సివిల్ సప్లై వాహనం, అంబులెన్స్ రావడానికి వీలు లేని పరిస్థితి ఉందని వివరించారు. గతంలో ఇదే సమస్యపై భీమిలి జోనల్ కమిషనర్‌కు పలుమార్లు వినతులు ఇచ్చామని, అయినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కవిత, వెంకటేశ్వరరావు, మంగవేణి తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులతో క్రికెట్ ఆడుతున్న మంత్రి అమర్‌నాథ్

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు కృషి

ప్రజాశక్తి-సీతమ్మధార : రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని పరిశ్రమలు, ఐటి శాఖల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం, సిఎంఆర్ ఇంటర్ మీడియా స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా సోమవారం పోర్టు మైదానంలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇరు జట్ల క్రీడాకారులను మంత్రి పరిచయం చేసుకున్నారు. కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వైసిపి మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఉందని, వీలైనంత త్వరలో ఆ ప్రక్రియను పూర్తిచేస్తామని చెప్పారు. విశాఖలో పెండింగ్‌లో ఉన్న 2005 జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి ఇటీవల తాను అధికారులతో మాట్లాడి, వారి సూచన మేరకు న్యాయసలహా కోసం సంబంధిత ఫైలును పంపించినట్లు తెలిపారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ సేవలను మంత్రి కొనియాడారు. క్రీడల్లో పాల్గొన్న అందరికీ అభినందనలు తెలిపారు. విజెఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, రెండు దశాబ్దాలుగా క్రమం తప్పకుండా జర్నలిస్టుల క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్య, వైద్యానికి కూడా ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి అమర్‌నాథ్‌ను విజెఎఫ్ కార్యవర్గం సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఆర్ నాగరాజుపట్నాయక్, ఉమా శంకర్‌బాబు, జి.నరసింహారావు, పి.భాస్కర్, ఎమ్మెస్సార్ ప్రసాద్, గిరిబాబు, వరలక్ష్మి, దివాకర్, ఈశ్వరరావు, మాధవరావు, శేఖర్ మంత్రి తదితరులు పాల్గొన్నారు.

సోమవారం నాటి సెమీ ఫైనల్స్‌లో ఆంధ్రప్రభ జట్టుపై ఆంధ్రజ్యోతి జట్టు విజయం సాధించింది. మంగళవారం ఫైనల్స్‌లో వీడియో జర్నలిస్టులు, ఆంధ్రజ్యోతి జట్టు తలపడనున్నాయి.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిటిపి ప్రకాష్, బాబూరావు

భెల్‌లో ఎఫ్‌బిఎస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -గాజువాక : ఈ నెల 11వ తేదీన జరగనున్న భెల్ ఎఫ్‌బిఎస్ ఎన్నికల్లో సిఐటియు, ఐఎన్‌టియుసి అభ్యర్థులు ఎస్.అప్పారావు, జి.దేవుడును గెలిపించాలని కోరుతూ మెయిన్ గేటు వద్ద సోమవారం ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి జిటిపి ప్రకాష్, ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి వి.బాబూరావు పాల్గొని మాట్లాడారు. సిఐటియు, ఐఎన్‌టియుసి అభ్యర్థులను గెలిపిస్తే సొసైటీ అభివృద్ధికి, లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎస్.జగన్నాథరావు, కె.విజయకుమార్, ఆనందరావు, సీతనాయుడు పాల్గొన్నారు.

'కిశోర్ కుమార్ గీతాలు చిరస్మరణీయం'

ప్రజాశక్తి-విశాఖపట్నం : దక్షిణాది గాయకుడు కిశోర్ కుమార్ గీతాలు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచివుంటాయని ఎపిఇపిడిసిఎల్ డైరెక్టర్ ఆపరేషన్స్ బి.రమేష్‌ప్రసాద్ అన్నారు. ప్రముఖ హిందీ సినీ నేపథ్య గాయకుడు కిశోర్ కుమార్ స్మారకార్థంగా మెలోడీ క్రియేటర్స్, శృతిలయ, రస రాగ మాధురి సంగీత సంస్థల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో యే శామ్ మస్తానీ శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ ప్రసాద్ మాట్లాడుతూ, కిశోర్ కుమార్ పాటల్లో గొప్ప సందేశాత్మకం, చక్కని సంగీతం ఉంటుందన్నారు. సీనియర్ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పని ఒత్తిడికి లోనైన వారికి సంగీతం మానసిక ఉల్లాసాన్ని ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత సంస్థల ప్రతినిధులు కొణతాల రాజు, ఎస్.వణిస్వామి, చెన్నా తిరుమలరావు, ఎంవీ రాజశేఖర్, సన్ మూర్తి, సి.హెచ్.వి సత్యనారాయణ, తిలక్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తికనుగుణంగా ఇన్సెంటివ్ : సిఐటియు

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తికనుగుణంగా కార్మికులకు ఇన్సెంటివ్ చెల్లించాలని కోరుతూ సిఐటియు నాయకులు సోమవారం వైర్ రాడ్ మిల్లు-2 విభాగాధిపతి కెవి.దినకర్‌కు వినతిపత్రం అందించారు. వైర్ రాడ్ మిల్లు-2 విభాగానికి నూతనంగా ఎన్నికైన సిఐటియు కమిటీ సోమవారం కెవి.దినకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కో-కన్వీనర్ జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ, గడిచిన డిసెంబర్ నెలలో డబ్ల్యు ఆర్ ఎం రేటెడ్ ఉత్పత్తి కన్నా 20 శాతం అధికంగా అంటే 120 శాతం ఉత్పత్తిని కార్మికులు సాధించారని తెలిపారు. పెరిగిన ఉత్పత్తికి అనుగుణంగా ఇన్సెంటివ్ పెంచాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాట కమిటీ ఆధ్వర్యాన ఈ నెల 30వ తేదీన నిర్వహించే భారీ బహిరంగ సభలో ఉక్కు కార్మికులు, అధికారులు, కాంట్రాక్టు కార్మికులు కుటుంబాలతో సహా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ, సమయానికి వేతన ఒప్పందం జరగపోయినప్పటికీ, పాత ఇన్సెంటివ్‌కు కోతపెట్టి ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతీసినప్పటికీ కార్మికులు రేయింబవళ్లు కష్టపడి రికార్డు ఉత్పత్తి సాధించడం అభినందనీయమన్నారు. అధ్యక్షుడు వైటి.దాస్ మాట్లాడుతూ, ఉత్పత్తి విషయంలో యాజమాన్యానికి సహకరిస్తూనే కార్మికుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం సిఐటియు పోరాడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వైర్ రాడ్ మిల్లు- 2 ఆపరేషన్స్ ఇన్‌ఛార్జి నారాయణరావు, మెకానికల్ విభాగాధిపతి బేగ్, డబ్ల్యుఆర్ఎం కార్యదర్శి సిహెచ్.అరుణ్ కుమార్, అధ్యక్షుడు ఆర్.రామ్మోహన్‌రావు, ట్రెష్ట్ డైరెక్టర్ కర్రి శ్రీనివాస్, టి.శ్రీనివాసులు, ఎస్.సంతోష్‌కుమార్, పంకు చిన్నారావు పాల్గొన్నారు.

వైర్ రాడ్ మిల్లు-2 విభాగాధిపతికి వినతి అందిస్తున్న అయోధ్యరామ్ తదితరులు

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలి

మాట్లాడుతున్న బొండా తౌడన్న

ప్రజాశక్తి-ఉక్కునగరం : రాష్ట్రంలో 2013లో అమల్లోకి వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాలపరిమితి మార్చి 2023 నాటికి ముగుస్తుందని, దీనిని కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక శాసనసభ సమావేశాలు నిర్వహించి చట్టం చేయాలని కెవిపిఎస్, ఎపిఐఎస్, స్టీల్ డివిజన్ నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో తీర్మానించారు. ఉక్కునగరం సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని ఎస్సీ, ఎస్టీ సంఘాలను కలుపుకొని కెవిపిఎస్ చేసిన పోరాట ఫలితంగా జనాభా ప్రాతిపదికగా సబ్‌ప్లాన్ చట్టం వచ్చిందని తెలిపారు. ప్రణాళిక బడ్జెట్లో నిధులు కేటాయించడం ద్వారా ఎస్సీ, ఎస్టీల నివాస ప్రాంతాలలో కొంతమేరకు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. ఈ చట్టంలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులు వారికి ఖర్చు చేయాలని స్పష్టంగా ఉన్నా పాలకుల్లో చిత్తశుద్ధి లేక దారి మళ్లిస్తున్నారని విమర్శించారు. టి చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొండా తౌడన్న, జనరల్ సెక్రెటరీ మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్‌వి.రమణ, జాయింట్ సెక్రెటరీ ఆర్.నరసింహ, డిహెచ్‌పిఎస్ నాయకులు రాజబాబు, సిఎఫ్‌టిఐయు జనరల్ సెక్రెటరీ డి.సురేష్‌బాబు, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు కోటేశ్వరరావు, పుల్లారావు, అవతారం, వరకుమార్, వైటి.దాస్, శ్రీనివాసులు సువర్ణరాజు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జివిఎల్ వ్యాఖ్యలపై ఖండన

ప్రజాశక్తి-సీతమ్మధార : ఇటీవల జరిగిన కాపునాడు బహిరంగ సభలో కాపునాయకులపై బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాపునాడు విశాఖ జిల్లా అధ్యక్షులు తోట రాజీవ్ ఖండించారు. సోమవారం పౌర గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బిఆర్‌ఎస్ పార్టీలోకి వెళ్లే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. కాపునాడు సభతో బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావు సంబంధం ఏంటని ప్రశ్నించారు. జివిఎల్ తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని సమస్యలపై ఒక వేదిక ద్వారా పోరాటం చేస్తామన్నారు. అణగారిన వర్గాల ఐక్యవేదిక ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎపి నుంచి కొంతమంది వ్యాపార ప్రయోజనాల కోసం బిఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆరోపించారు. సమావేశంలో గొల్లపూడి వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల ప్రజా సంకల్పయాత్ర వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం వైసిపి నాయకులు వేడుకలు నిర్వహించారు.

భీమునిపట్నం : భీమిలి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, జివిఎంసి 1,2,3 వార్డుల పార్టీ అధ్యక్షులు జగుపిళ్ల ప్రసాద్, ఎస్.కరుణాకరరెడ్డి, అల్లిపిల్లి నరసింగరావు, పార్టీ నాయకులు వి.కొండబాబు, పి.ఎర్రయ్యరెడ్డి, భాగం గోపాలరావు, జి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో సమన్వయకర్త కెకె.రాజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అప్పట్లో జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారన్నారు. ప్రజాసంకల్పయాత్రలో దృష్టికి వచ్చిన సమస్యలను దృష్టిలో పెట్టుకొని మూడున్నరేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనీల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతిశ్రీనివాస్, పి.ఉషశ్రీ, కె.కామేశ్వరి, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కెవిఎన్ శశికళ, మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు, కె.వెంగళరావు, బులుసు జగదీశ్, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, నీలి రవి, దుప్పలపూడి శ్రీనివాసరావు, కెవి.బాబా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర నియోజకవర్గంలో కేక్ కట్ చేస్తున్న కెకె.రాజు

కరాస: 52వ వార్డులోని వైసిపి కార్యాలయంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన పాదయాత్రలో తాను భాగస్వామిని కావటం గొప్ప అనుభూతిని మిగిల్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి వర్మ, వెదుళ్ల శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అప్రెంటిస్ షిప్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి -కంచరపాలెం : ప్రభుత్వ పాత ఐటిఐలో సోమవారం నిర్వహించిన ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళా-2023కు విశేష స్పందన లభించిందని ప్రిన్సిపల్ జె.శ్రీకాంత్ తెలిపారు. ఈ అప్రెంటిస్ మేళాలో వివిధ ట్రేడ్లకు చెందిన 256 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 23 కంపెనీలు ఆయా సంస్థల్లో అప్రెంటిస్ షిప్ చేసేందుకు అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఎస్‌డి ఎడి కె.శ్రీకాంత్‌బాబు, అప్రెంటిస్ అడ్వయిజర్ హెచ్‌విఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిఒ 1పై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-లీగల్ విలేకరి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన జిఒ1పై ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ సంయుక్తంగా మంగళవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో యూనియన్ల సభ్యులు తెలిపారు. 11 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

సంక్రాంతి సెలవుల్లో తరగతులు నిర్వహించకుండా చర్యలు

ప్రజాశక్తి-సీతమ్మధార : సంక్రాంతి పండగ సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని యాజమాన్యాల పాఠశాలలు, కళాశాలలకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్ళ లోకనాథం, విశాఖ జిల్లా కన్వీనర్ కోట్ల గణేష్ సోమవారం ఆశీల్‌మెట్టలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారామ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ, సంక్రాంతి సెలవులు నూటికి నూరుశాతం అమలు జరిగేలా తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో ఇప్పటికే అన్ని జిల్లాల ఆర్‌ఐఒలు, డిఇఒలకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. సంక్రాంతి సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే ఆయా కళాశాలలు, పాఠశాలల గుర్తింపు రద్దుతో పాటు చట్ట ప్రకారం చర్యలకు సిఫారసు చేయనున్నామని తెలిపారు. ఎవరైనా తరగతులు నిర్వహిస్తే సంబంధిత ఫిర్యాదులను జిల్లా విద్యాశాఖాధికారులు, ఆర్‌ఐఒలతో పాటు కమిషన్ మెయిల్ అడ్రస్ apscpcr2018@gmail.com కు సమాచారం పంపించాలని సూచించారు.

బాస్కెట్ బాల్ సెలక్షన్స్‌లో గోదావరి జట్లు విజయకేతనం

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక ఏఎంఎఎల్ కళాశాలలో మూడు రోజుల పాటు అండర్-19 బాలురు, బాలికల విభాగాల్లో జరిగిన అంతర్ జిల్లా బాస్కెట్‌బాల్ సెలక్షన్స్‌లో గోదావరి జిల్లాలు విజయకేతనం ఎగురవేశాయి. బాలుర విభాగంలో 11 జట్లు, బాలికల విభాగంలో పది జట్లు పాల్గొన్నాయి. సోమవారం జరిగిన ఫైనల్స్‌లో బాలుర విభాగంలో చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాలు, బాలికల విభాగంలో కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాల జట్లు తలపడ్డాయి. ఈ పోటీల్లో బాలుర విభాగంలో తూర్పుగోదావరి, బాలికల విభాగంలో పశ్చిమగోదావరి జట్లు విజయం సాధించి ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయ బాబు మాట్లాడుతూ గెలిచిన క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉండాలని, ఓడిపోయిన వారు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష కార్యదర్శులు మంగరాజు, దాడి శ్రీనివాసరావు, సభ్యులు బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ మహేశ్వరరావు, బాస్కెట్బాల్ స్టేట్ అబ్జర్వర్ ఎంఎం శ్రీనివాసరావు, జిల్లా ఇంటర్ విద్య శాఖ అధికారి పి.మురళీధర్, ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంబాబు, కళాశాల సూపరింటెండెంట్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ స్వామి నాయుడు, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ నాయుడు, పాల్గొన్నారు.

ట్రోఫీని అందుకుంటున్న పశ్చిమ గోదావరి జిల్లా బాలికల జట్టు

ఆందోళన చేస్తున్న ఎన్ఎఒబి నిర్వాసితులు

జెట్టీ నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-రాంబిల్లి

ఎన్ఎఒబి నిర్వాసిత మత్స్యకారుల చేపలకు అనుకూలమైన జెట్టీని నిర్మించాలని నేవీ నిర్వాసిత జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎఒబి నిర్వాసిత ఎనిమిది గ్రామాల ప్రజలు వాడనర్సాపురం సమీపంలోని నేవీ గేటు ముందు చేస్తున్న ఆందోళన సోమవారం నాటికి 71వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ గతంలో అధికారులు ఇచ్చిన హామీలను, తమతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నేవీ లోపల నుండి శారద, వరాహ నదుల్లో చేపల వేటకు అవకాశం లేకపోవడంతో ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై 71 రోజులుగా ఆందోళన చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం దారుణమన్నారు. తమ సమస్యలను పట్టించుకోకపోతే అనకాపల్లి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న జ్యోతి

పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - కె.కోటపాడు : మండలంలోని ఎ.కోడూరు గ్రామంలో కీర్తిశేషులు పాత్రుడు గారమ్మ జ్ఞాపకార్థం, ఖబం రామలింగపిల్లయు ట్రస్టు సహాయంతో 800 దుప్పట్లు పేదలకు సోమవారం పంపిణీ చేశారు. ఎ.కోడూరు గ్రామ పరిసర పొడుగుపాలెం, సూరెడ్డిపాలెం, ఆర్లె అగ్రహారం గ్రామాలకు చెందిన పేదలకు ట్రస్టు వ్యవస్థాపకులు భాస్కర్ నాగమణిల కుమార్తె జ్యోతి వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, శ్రీరామ యువజన సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

భోగి రోజు తాళ్లపాలెం వారపు సంత

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని తాళ్లపాలెం వారపు సంత ఈ నెల 14న భోగి పండుగ రోజు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం దండోర వేయించారు. ఈ వారపు సంత ప్రతి సోమవారం జరుగుతున్న విషయం విధితమే. సంక్రాంతి పండుగ నేపథ్యంలో వచ్చే సోమవారం జరగాల్సిన సంతను భోగి రోజుకు మార్పు చేశారు. ఈ విషయాన్ని సోమవారం జరిగిన సంతలో దండోరా ద్వారా తెలియజేశారు. మారుమూల గ్రామాల నుండి వచ్చే అమ్మకాలు, కొనుగోలు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అసెంబ్లీ స్పీకర్‌ను కలిసిన జెడ్‌పిటిసి

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : రాష్ట్ర శాసన స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో సోమవారం జిల్లా జెడ్పిటిసిల ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి సర్పంచ్ శ్వేతా పైడినాయుడు, ఎంపీటీసీ సీత సన్యాసినాయుడు, చిన్నపున్నపాలెం సర్పంచ్ కోవెల ఈశ్వరరావు, పొట్టి దొరపాలెం ఉపసర్పంచ్ శ్రీను పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కశింకోట : మండల కేంద్రం కశింకోటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కలగా లక్ష్మి, వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఎం.రామారావు, సర్పంచులు కలగా గున్నయ్యనాయుడు, మంత్రి జయ రజనీ, వ్యవసాయ సలహా మండలి సభ్యులు గనిరెడ్డి నాగేషు, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్

'స్టైలెక్స్' ప్రమాదంపై విచారణ జరపాలని వినతి

వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నేతలు శంకర్, గనిశెట్టి

ప్రజాశక్తి-పరవాడ

మండలంలోని ఫార్మసిటీలో ఉన్న స్టైలెక్స్ ఫార్మా కంపెనీలో ఈ నెల 5న జరిగిన ప్రమాదంపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సోమవారం అనకాపల్లి జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారికి సిఐటియు జిల్లా అధ్యక్షులు రత్తల శంకరరావు, ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ వినతిపత్రం అందజేశారు. స్టైలెక్స్ యాజమాన్యం యొక్క భద్రతా వైఫల్యాలపై ఫిర్యాదు చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, భద్రతా పరికరాలు ఇవ్వకపోవడం వల్లే 5న ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. యాజమాన్యాలు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా లాభాలే పరమావధిగా వ్యవహరించడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఈ పరిశ్రమపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని కోరారు. ఈ పరిశ్రమలో 2019లో ప్రమాదం జరిగి ఇద్దరు కార్మికులు మృతి చెందగా ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడని, ఇప్పుడు మేడిశెట్టి పైడిరాజు అనే కార్మికుడు చనిపోగా, ఒంం అప్పారావు తీవ్ర గాయాలపాలయ్యాడని చెప్పారు. ఈ ప్రమాదాలపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

పాడి రైతుల పక్షపాతి తులసీరావు

ప్రజాశక్తి -మునగపాక రూరల్

పాడి రైతుల పక్షపాతిగా తులసీరావు విశాఖ డెయిరీకి చేసిన సేవలు మరువలేనివని ఏపి గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అన్నారు. స్థానిక నందీశ్వర కళా ప్రాంగణంలో సోమవారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో విశాఖ డెయిరీ చైర్మన్ తులసీరావు సంతాప సభ జరిగింది. ముందుగా తులసీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయం చేసి బతుకు వెళ్లదీసే రైతులకు గిట్టుబాటు ధర లేని పరిస్థితులలో పాడిని అభివృద్ధి చేసి రైతాంగానికి బాసటగా నిలిచారని కొనియాడారు. జడ్పిటిసి స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మల్ల జయలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు దాడి ముసలి నాయుడు, సిపిఎం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ డెయిరీకి తులసీరావు ఎనలేని సేవలు చేసి పాడి రైతుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఎంపీసీఎస్ అధ్యక్షులు మళ్ల సంజీవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీసీఎస్ సెక్రటరీ పెంటకోట సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, వెలగ సురేష్, తులసీ రావు అభిమానులు పాల్గొన్నారు.

తులసీరావుకు బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరస్వామి నివాళి

తులసీరావుకు బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరస్వామి నివాళి

అచ్యుతాపురం : విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావ్ మృతి పాడి రైతుల కుటుంబాలకు తీరని లోటని బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరస్వామి అన్నారు. సోమవారం ఆయన ఎలమంచిలిలోని తులసీరావు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తులసీరావు కుమారుడు ఆనంద్ కుమార్, కుమార్తె పిల్లా రమా కుమారిని పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ తులసీరావు సేవలను, రైతుల జీవితాల్లో ఆయన తీసుకొచ్చిన అనితర సాధ్యమైన మార్పులను గుర్తు చేసుకున్నారు.

జగన్, చంద్రబాబులకు ధన వ్యామోహం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటేనే పనిచేస్తారని, వారికి ధన వ్యామోహం తప్ప సేవా చేయాలనే తపన లేదని జనసేన పార్టీ రాష్ట్ర పరిశీలకులు అక్కల రామ్మోహన్‌రావు ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ఈనెల 12న జరగనున్న యువశక్తి కార్యక్రమానికి జనసమీకరణ నిమిత్తం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, జగన్‌కు పదవీకాంక్ష తప్ప ప్రజల బాగోగులు పట్టించుకోరని విమర్శించారు. ఎటువంటి పదవి లేకపోయినా, రెండు చోట్ల పోటీ చేసి ఓటమి చెందిన ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 3,000 మంది రైతులకు రూ.30 కోట్లు తన సొంత సొమ్మును ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైలా రామనాయుడు, మోటూరు శ్రీవేణి, ఒడిసెల సన్యాసినాయుడు, చోడపిల్లి అప్పారావు పాల్గొన్నారు.

పాఠశాల పున:ప్రారంభం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న కారణంతో ఎనిమిది సంవత్సరాల క్రితం మూత పడిన మండలంలోని నాగులపల్లి పరిధి ముదిరాజ్ కాలనీలో గల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల పున:ప్రారంభమైంది. ప్రస్తుతం 24 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చేరేందుకు సిద్ధంగా ఉండటంతో పాఠశాలను పున:ప్రారంభించాలని స్థానిక శాసనసభ్యులు యువి.రమణ మూర్తి రాజును స్థానికులు అభ్యర్థించారు. ఈ మేరకు ఆయన సంబంధిత అధికారులతో చర్చించి పాఠశాల పున:ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో సోమవారం ఈ పాఠశాలను జెడ్పిటిసి స్వామి సత్యనారాయణ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి ప్రారంభించారు. పాఠశాల మళ్లీ ప్రారంభం కావటానికి కృషి చేసిన ఎమ్మెల్యే రమణ మూర్తిరాజుకు స్థానిక ఎంపీటీసీ మళ్ల కాశి సురేష్, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జామి చిన్నమ్మలు, వైస్ ఎంపీపీ చింతాడ దేవి, మాజీ సర్పంచ్ ఎల్లపు వెంకట భాస్కరరావు, ఎంపీడీవో రవికుమార్, ఎంఈఓ వేణుగోపాల్, ఈవోపీఆర్డి పి.ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్‌రావు, వైసిపి నాయకులు ఆడారి గణపతి అచ్చం నాయుడు, పిల్లి అప్పారావు పాల్గొన్నారు.

పాఠశాలను పున:ప్రారంభిస్తున్న ఎంపిపి జయలక్ష్మి

జగన్ ప్రాపకం కోసమే అవాకులు చవాకులు

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రాపకం కోసం పరిశ్రమల మంత్రి అమర్నాథ్ చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై అవాకులు చవాకులు మాట్లాడడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో నాలుగు సంవత్సరాలలో ఒక అభివృద్ధి చేయలేని అసమర్థ మంత్రిగా నిలిచిపోతారన్నారు. ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్న నివారించలేని అమర్నాథ్ తమ నాయకులను విమర్శించడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిస్తేనే అధికార పార్టీ మంత్రులు బెంబేలెత్తుతున్నారని, కలిసి పోటీ చేస్తే వెన్నులో వణుకు పుట్టి కోమాలోకి వెళ్తారని వ్యాఖ్యానించారు. సమావేశంలో పార్టీ నాయకులు కొట్టి రామకృష్ణ, మల్ల గణేష్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ సందీప్

ఉపాధి హామీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అమృతపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డ్వామా పీడీ ఈ.సందీప్ సోమవారం ఉదయం పరిశీలించారు. గ్రామంలో మామిడి మొక్కలకు రింగ్ ట్రెంచ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 4800 మంది కూలీలతో పనులు జరగాలని, దీనికి తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కూలీలు ఉదయం ఏడు గంటలకే పనులు ప్రారంభించాలన్నారు. ఏడు గంటలకు కూలీల హాజరు పట్టిక పంపాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పరమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తుమ్మపాల ఇందిరా నగర్‌లో రూ.4 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు ఆధ్వర్యంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ సోమవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అన్నపూర్ణ బ్యాంక్ చైర్మన్ పిడి గాంధీ, వైస్ ఎంపీపీ విల్లూరి సూర్య కుమారి శేఖర్, ఎంపీటీసీ సభ్యులు పంచదారల కన్నారావు, పన్నీరు వెంకటలక్ష్మి చంటి, వడ్డాది భారతి అశోక్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ విశ్వేశ్వరరావు, సీనియర్ న్యాయవాది హర శ్రీనివాసరావు, పాల సంఘం అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాసరావు, పడాల గణపతి, ఆర్టీసీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల చట్టం అమలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి : వికలాంగుల హక్కుల చట్టం సెక్షన్ 92 ఏ పోలీస్ స్టేషన్లో అమలు చేయనందుకు నిరసనగా సోమవారం కలెక్టరేట్ ముందు వికలాంగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పాత్రపల్లి వీరు యాదవ్, పూడిమడక స్వామి వివేకానంద వికలాంగుల అసోసియేషన్ అధ్యక్షులు మెరుగు నూకరాజు మాట్లాడుతూ వికలాంగులపై రాష్ట్రంలో ఏదో ఒకచోట వేధింపులు దౌర్జన్యాలు, దాడులు జరుగుతున్నాయని, దీనిపై వారు పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తుంటే, పోలీసులు నేరస్తులకు అండగా ఉండి వికలాంగుల పట్ల అవమానకరంగా మాట్లాడడం బాధాకరమన్నారు.

మూలపేటలో గ్రామసభ

ప్రజాశక్తి-మునగపాక రూరల్ : మండలంలోని మూలపేట గ్రామంలో సోమవారం సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లపై పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి మోహన్‌రావు, పాల సొసైటీ అధ్యక్షులు కాండ్రేగుల నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ బొడ్డేడ జోష్ణ ఆదికుమార్, గ్రామ రైతు సంఘం అధ్యక్షులు శరగడం నాగేశ్వరరావు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతలో తగ్గిన టమోటా ధర

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం వారపు సంతకు సోమవారం పెద్ద ఎత్తున దేశవాలీ టమోటాను రైతులు తీసుకొచ్చారు. రైతులు ట్రేలతో వీటిని తెచ్చారు. 20 కేజీలు ఉండే ఒక ట్రే రూ.200 వరకు అమ్ముడైంది. ఇదే ట్రే గతంలో రూ.500 వరకు ధర పలికేది. బయట మార్కెట్‌లో వ్యాపారులు కిలో టమాట రూ.15 వరకు అమ్ముతుండగా, రైతుల నుంచి ట్రే రూ.200 అంటే కిలో రూ.10 లెక్కన కొనుగోలు చేశారు. సంక్రాంతి పండుగ ముందు చల్లని వాతావరణ సమయంలో దేశవాలీ టమాటా ఎక్కువగా పండుతుంది. ఇదే సమయంలో ధర మాత్రం లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పశువుల అపహరణ ముఠా అరెస్టు

కేసు వివరాలు వెల్లడిస్తున్న సిఐ ఎలియాస్ మహమ్మద్

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

రైతుల కల్లాల వద్ద ఉన్న పశువులను దొంగతనంగా వాహనాలపై తరలించకపోయి అమ్ముకుంటున్న ముఠాను బుచ్చయ్యపేట పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ కేసు వివరాలను కొత్తకోట సిఐ ఎలియాస్ మహమ్మద్ సోమవారం మీడియాకు వెల్లడించారు. సిఐ కథనం ప్రకారం.... కాకినాడ జిల్లా తుని మండలం సురవరం అన్నవరం గ్రామానికి చెందిన కర్రి వంశీ, కొత్తపేటకు చెందిన వెయ్యపు శ్రీనివాస్, తుని రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్‌కు చెందిన సేనాపతి ప్రసాద్ ముఠాగా ఏర్పడి పశువులను దొంగిలించి, వాటిని సంతల్లో అమ్మకాలు చేస్తున్నారు. ఈ విధంగా మండలంలోని కొమల్లపూడికి చెందిన గండం సత్యనారాయణ, ఎల్.సింగవరంకి చెందిన రేణం కోటిబాబు, చీడికాడ మండలం పెద్ద గోగాడకు చెందిన కసిరెడ్డి కనకం, బొడ్డు కనకం, తునివలస గ్రామానికి చెందిన ధర్మిశెట్టి నాగేశ్వరరావు తదితరులకు చెందిన ఏడు పశువులను అహరించడంపై పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ నేపథ్యంలో ఆదివారం మండలంలోని రాజాం వద్ద పశువులను వాహనాలపై తరలిస్తుండగా, ఎస్సై కుమారస్వామి హెడ్ కానిస్టేబుల్ అర్జున్ తదితరులు దాడి చేసి వాహనాన్ని, పశువులను స్వాధీనం చేసుకొని, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. పశువుల దొంగతనం ముఠాను అదుపులో తీసుకున్న సిబ్బందిని అభినందించారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది నాగరాజు, గణేష్, వెంకట్రావు, శివ, చిన్న వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కశింకోట

మండల కేంద్రం కశింకోటలోని పూసర్లవీధి, పందిరి వీధి, కస్పా వీధి ప్రాంతాలలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ చేపట్టారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. కాలువలు, రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరారు. ఈ కార్యక్రమంలో కశింకోట, అనకాపల్లి ఎంపిపిలు కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, గొర్లి సూరిబాబు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాస్, వైసిపి నాయకులు మళ్ళ బుల్లి బాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్, ఉప సర్పంచ్ నడిపిల్లి లక్ష్మి నాయుడు, దాసరి బాబు, పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని గరిసింగి గ్రామ సచివాలయం పరిధిలోని చినగంగవరం, రెగులబంద, సంతపాలెం, వెలంబయలు, చింతలపాలెం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పర్యటించారు. రూ.151 లక్షలతో చినగంగవరం నుండి చింతపాలెం వరకు నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, సర్పంచ్ గూడుపు రాము, ఎంపీటీసీ కోలా వెంకటరమణ, ఉప సర్పంచ్ పొట్నూరు రమేష్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : వాలంటీర్లు ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని చౌడేపల్లి, మోసయ్యపేట గ్రామాలలో ఆయన ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా కొంతమంది వాలంటీర్ల పనితీరుపై ఆయనకు ఫిర్యాదు చేశారు. మోసయ్యపేట గ్రామంలో ఈగల రమణకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు సుకుమార్ వర్మ, సర్పంచులు గండిబోయిన భాను వెంకట్, పంచదారల పైడిరాజు, ఎంపీటీసీ లాలం శ్రీను, ఎంపీడీవో విజయలక్ష్మి, వైసిపి నాయకులు దేశంశెట్టి శంకర్రావు, కోన బుజ్జి, ఒడిసిల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: సంక్షేమ పథకాలతో రాష్టంలో వైసిపి ప్రభుత్వం కొత్త ఒరవడిని సృష్టించిందని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు తెలిపారు. మండలంలోని వాకపాడు గ్రామంలో సోమవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. అనంతరం సచివాలయ భవనానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాతా గురునాధరావు, చేపల రాజు, అమ్మోరియ్య, బాబ్జి, సర్పంచ్ గణేష్, నాగరాజు, పిట్ల నాయుడు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

'ఆగ్రోస్'కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆగ్రోస్ జిల్లా మేనేజర్ పి చంద్రశేఖర్ బాబు సోమవాకరం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి మండలానికి ఒక రైతు సేవ కేంద్రం మంజూరు చేస్తామన్నారు. వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను ఈ కేంద్రాల ద్వారా విక్రయించడం జరుగుతుందని చెప్పారు. నిరుద్యోగ పట్టభద్రులు ఈనెల 13 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9550922465, 8658990258 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

అందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా వాలంటీర్లు కృషి చేయాలని స్థానిక సర్పంచ్ దిమ్మల అప్పారావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ వాలంటీర్లు ఆయా క్లస్టర్లు పరిధిలో ప్రజలతో మమేకమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అజయ్‌బాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వికలాంగులకు వితరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక పిల్లా వారి వీధిలో భీశెట్టి తనూజ ట్రస్ట్ నిర్వాహకులు భీశెట్టి జగన్నాథం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వెంకట సత్యనారాయణ, త్రివేణి ఆర్థిక సహకారంతో వికలాగులకు దుప్పట్లు, బాక్సులు, భోజనం ప్యాకెట్లను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిద్ధార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్ల నాగభూషణం, ట్రస్టు నిర్వాహకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పెదనందిపల్లిలో ర్యాలీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి, టిడిపి శ్రేణులు

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి

ప్రజాశక్తి-అనకాపల్లి

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఊడేరు, అల్లికానుడు పాలెం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. వైసిపి పాలనలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రమే లబ్ధి పొందారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.బాలాజీ, సురేంద్ర, బాబి, రమేష్, సురేష్, ఎంఎస్ఎన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని దిబ్బపాలెం ఎస్ఇజెడ్ కాలనీలో ఆదివారం రాత్రి ఆయన పర్యటించారు. వైసీపీ అవినీతి, అరాచక పాలనపై ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, నాయకులు జనపరెడ్డి నర్సింగరావు, కాళ్ల రాజబాబు, లాలం శాంతి, లాలం రాము, లాలం సురేష్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : జగన్ పాలనలో అప్పుల పాలైన ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తిరిగి సీఎం కావాలని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శెరకాన సూర్యనారాయణ, కొరుప్రోలు దేముడమ్మ, కొరుప్రోలు రామలింగస్వామి, సోమిరెడ్డి గోవింద, పూడి సత్యారావు, పెంటకోట అప్పలనాయుడు, బండారు సింహాద్రప్పుడు, పాశల కృష్ణ, బండారు శ్రీరామ్మూర్తి, గంధం జగ్గారావు, కొప్పాక కాసుబాబు, మలిరెడ్డి రాజునాయుడు, రాయివరపు సాంబమూర్తి పాల్గొన్నారు.

ఆయుర్వేదంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి- అనకాపల్లి : ఆయుర్వేదంపై ప్రజలకు అవగాహన అవసరమని ఎన్టీఆర్ ఆయుష్ ఆసుపత్రి వైద్యులు కె.లావణ్య అన్నారు. ఆసుపత్రి ఆవరణలో సోమవారం ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి నర్సింగ్ సిబ్బందికి ఆయుర్వేద వైద్యం పట్ల అవగాహన కల్పించారు. ఆయుర్వేదంపై ప్రజల అపోహలు, సీజనల్ డిసీజెస్, ఆయుర్వేద వైద్య కేంద్రాలు, లభ్యమవుతున్న మందులు, వ్యాధులు రాకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై తెలియజేశారు. కార్యక్రమంలో ఆయుష్ ఆసుపత్రి కాంపౌండర్ మేరీ స్వర్ణలత పాల్గొన్నారు.

స్పందన అర్జీలకు స్పష్టమైన సమాధానం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్పందన అర్జీదారులకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జెసి కల్పనా కుమారి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆమె అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై 162 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదుదారులకు స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడంతో మళ్లీ మళ్లీ అర్జీలు పెట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. డిఆర్ఓ వెంకటరమణ వికలాంగుల దగ్గరికి వెళ్లి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రక్షణ గోడ నిర్మించడంపై హర్షం

ప్రజాశక్తి - కె.కోటపాడు : మండలంలోని కొరువాడ గ్రామం వద్ద రైవాడ కాలువకు రక్షణ గోడ నిర్మించిన జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులకు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొరువాడ గోవిందరావు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రైవాడ కాలువ నిర్మించి 38 సంవత్సరాలైనా కొరువాడ గ్రామం వద్ద కాలువకు రక్షణ గోడ లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు కాలువలో పడి ప్రమాదానికి గురయ్యేవారు. దీనిపై గతేడాది ఫిబ్రవరి 26న జీవీఎంసీ కమిషనర్‌కు స్థానికులతో కలిసి గోవిందరావు ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఏడాది తిరగకుండానే రూ.9.30 లక్షలతో రక్షణ గోడ నిర్మించారు. రక్షణ గోడ నిర్మించిన జీవీఎంసీ అధికారులకు కొరువాడ గ్రామస్తులు, సిపిఎం నేత గోవిందరావు ధన్యవాదాలు తెలిపారు.

వైసిపి నేతల సంబరాలు

ప్రజా సంకల్ప యాత్రకు నాలుగేళ్లు

ఆదిలక్ష్మికి స్వీటును తినిపిస్తున్న ఎమ్మెల్యే గణేష్

రోలుగుంటలో ...

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రకు నాలుగు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో స్థానిక అబీద్ సెంటర్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్పర్సన్ జి.ఆదిలక్ష్మి, వైసిపి నాయకులు కేకును కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ, సుమారు నాలుగు సంవత్సరాల క్రితం ప్రజా సంకల్ప యాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసారన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడా రాజకీయాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తామని మాట ఇచ్చినట్లుగానే అమలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాల ఇస్తున్నారని తెలిపారు. మరో ముప్పై సంవత్సరాలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉంటారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, కౌన్సిలర్లు తమరాన నాయుడు, కోనేటి రామకృష్ణ, ఆరుగుల్లు రాజబాబు, గుడబండి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

రోలుగుంట:ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని కొవ్వూరులో ఎంపిపి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ, రాజారావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

దేవరాపల్లి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకునిగా చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయమని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ముగింపునకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని చిన గంగవరంలో సోమవారం డిప్యూటీ సిఎం బూడి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, పార్టీ అధ్యక్షులు బాబురావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : ప్రజా సంకల్ప యాత్రకు నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని చోడపల్లి సచివాలయం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు పాలాభిషేకం చేసి, కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ, వైసిపి మండల అధ్యక్షులు దేశంశెట్టి శంకర్రావు, సీనియర్ నాయకుడు కోన బుజ్జి, ఒడిసిల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వడ్డాది : ప్రజా సంకల్ప యాత్రకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జెడ్పిటిసి దొండా రాంబాబు బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్ట, వడ్డాది జంక్షన్లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపీ దొండా లలిత నారాయణమూర్తి, కొలిమల అచ్చం నాయుడు, దొండా సన్యాసిరావు, సాయం రమేష్, తమరాన వెంకటరమణ, యనమల వాసు పాల్గొన్నారు.



వడ్డాదిలో స్వీట్లు పంచుతున్న నేతలు

మాట్లాడుతున్న జెడ్‌పిటిసి గిరిబాబు

విద్యాభివృద్ధికి సిఎం జగన్ కృషి

ప్రజాశక్తి-గొలుగొండ:విద్యాభివృద్ధికి సీఎం జగన్ విశేషంగా కృషి చేస్తున్నారని జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినులకు సోమవారం ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యకి అధికంగా ప్రయోజనాలు చేకూరుస్తున్నారని, దీంతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.గత ప్రభుత్వాలు హంగు, ఆర్భాటాలకి ఖర్చు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతిస్తూ రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ కసిపల్లి అప్పారావు, ఉప సర్పంచ్ సానాపతి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న కుమార్

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి -మాడుగుల:రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పివిజి కుమార్ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సమావేశం నేపథ్యంలో వైసిపి నేతలు అవాకులు, చవాకులుగా మాట్లాడటం సరికాదని అన్నారు. చంద్రబాబు నాయుడు రోడ్ షోలకు వస్తున్న జనాన్ని చూసి వైసిపి నేతలకు గుబులు పట్టుకుందని, ఈ నేపథ్యంలో టిడిపికి జనసేన తోడు అయితే వైసిపి పతనం పక్కా అని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, లోకేష్ పర్యటనలు అడ్డుకోనేందుకు జిఓ నంబర్ 1 ను ప్రభుత్వం తీసుకురావడం అన్యాయమని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా వైసిపి ప్రభుత్వం పాలన చేయడం దుర్మార్గమని ఆరోపించారు.

మాట్లాడుతున్న ఎంఇఒ అప్పారావు

పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు

ప్రజాశక్తి-కోటవురట్ల:పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంఈఓ అప్పారావు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, పాఠశాలల్లో మౌలిక వసతులు, నాడు నేడు పనులు, విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ ఇప్పటి నుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. బోధన పట్ల ప్రత్యేక దృష్టి సారించి గుణాత్మకమైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయులంతా సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మంటలను ఆర్పుతున్న స్థానికులు

ధాన్యం కుప్పల్లో చెలరేగిన మంటలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని గుండుపాల గ్రామంలో నలుగురు రైతులకు చెందిన వరి కుప్పలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన రైతులు, స్థానికులు కలిసి మంటలను ఆర్పి వేశారు. సంవత్సరం పాటు కష్టపడి పని చేసి పండించిన పంట పొలంలో దగ్ధం కావడంతో నష్టం వాటిల్లిందని వాపోయారు. సుమారు 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. ప్రమాదం ఎలా జరిగిందనేది తెలియలేదు.విషయం తెలుసుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి వీఆర్వోతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రైతులకు జరిగిన నష్టానికి సంబంధించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

12న యువశక్తి బహిరంగ సభ

ప్రజాశక్తి-రావికమతం:శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో ఈనెల 12న నిర్వహించే యువశక్తి బహిరంగ సభను విజయవంతం చేయాలని కర్నూలు జిల్లా జనసేన పార్టీ ఇన్చార్జి చింత సురేష్‌బాబు కోరారు. రావికమతం నాలుగు రోడ్ల కూడలిలో యువశక్తి పోస్టర్లను జనసైనికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లాలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి పోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజవర్గం సీనియర్ నాయకులు జరిపోతుల నానాజీ, రావికమతం మండల అధ్యక్షులు మైచర్ల నాయుడు, గెంజి శ్రీనివాసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సురేష్‌బాబు

అంబేద్కర్, పూలే స్టడీ సర్కిల్ ప్రారంభం

ప్రజాశక్తి-నర్సీపట్నం రూరల్:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద డాక్టర్ బిఆర్. అంబేద్కర్, పూలే స్టడీ సర్కిల్‌ను డిపార్టుమెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్, డిపార్టుమెంట్ ఆఫ్ హిస్టరి ఆధ్వర్యంలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు డిగ్రీ సిలబస్ చదువుతూ సమాంతరంగా పోటీ పరీక్షలకు కూడా సన్నద్ధమైతే భవిష్యత్తో తొందరగా స్థిరపడతారన్నారు. కష్టించి చదివితే తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకు సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే బాబూరావు

ప్రజాశక్తి-నక్కపల్లి:ప్రజల ముంగిటకు సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. మండలంలోని దోసలపాడు గ్రామంలో సోమవారం సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సచివాలయ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇంటికి చేరవేస్తున్నారని అన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా సకాలంలో విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ రత్నం, జడ్పిటిసి కాసులమ్మ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీడీవో సీతారామరాజు, వైసిపి నాయకులు నరసింహమూర్తి, బొల్లం బాబ్జి, ఎలమంచిలి తాతారావు, చంద్రరావు, శేషారత్నం, బాబురావు, పాపారావు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-రావికమతం:మండలంలోని కవగుంట గ్రామంలో పారిశుధ్య పనులను సర్పంచు దాసరి సూర్యకుమారి వరహాలు ఆధ్వర్యాన సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, జెసిబి, రెండు ట్రాక్టర్ల సహాయంతో గ్రామ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించామన్నారు. తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు తదితర వాటిపై దృష్టి సారించామన్నారు.

పట్టుబడ్డ చోరీ నిందితులు

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలోని వ్యాపార కేంద్రమైన అడ్డరోడ్డులో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలను పట్టుకున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. విజయనగరం జిల్లా కొత్తవలస గ్రామానికి చెందిన ఆవులు చక్రవర్తి(25), గంటా ఏసేసు(27) లు ద్విచక్ర వాహనం పై నుండి పడిపోయినట్లు నటించి సహాయం చేసేవారి నుండి సెల్ ఫోన్లు చోరీ చేశారన్నారు. ఆదివారం సాయంత్రం చోరీకి ప్రయత్నిస్తు సమయంలో అడ్డరోడ్డులో పట్టుబడ్డారని, వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సారా పులుపు ధ్వంసం

ప్రజాశక్తి -రావికమతం: మండలంలోని గుమ్మాలపాడు సమీపంలో 350 లీటర్ల నాటుసారా పులుపును గుర్తించి ధ్వంసం చేశామని ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. మందస్తు సమాచారం మేరకు సోమవారం గుమ్మాలపాడు పరిసర ప్రాంతాలలో తమ సిబ్బందితో దాడి చేసి పులుపును స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశామన్నారు. ఈ ప్రాంతంలో వ్యక్తులు ఎవరు లేక పోవడంతో దర్యాప్తు చేపడుతున్నామన్నారు. ప్రజలు సారా తయారీ, అమ్మకాలను మానుకోవాలని ఎస్ఐ సూచించారు.

నిబంధనల పేరుతో
పింఛన్ల తొలగింపు

ప్రజాశక్తి -మాకవరపాలెం:నిబంధనల పేరుతో పింఛన్లు రద్దు చేయడంతో వృద్ధులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో బూరుగుపాలెం గ్రామానికి చెందిన. చిటికెల నాగరాజు, మాకిరెడ్డి రాజబాబు, కొండయ్యలకు భూమి ఎక్కువగా ఉందనే నెపంతో పింఛన్లు తొలగించారు. గ్రామానికి చెందిన చిటికెల రాజబాబు(62), ఐడి నెంబరు (750628)నకు ఎకరా భూమి ఉండగా వెబ్ ల్యాండ్ లో 12 ఎకరాల భూమి నమోదు కావడంతో పింఛను తో పాటు రేషన్ కార్డు, చేయూత పథకం నిలిచి పోయింది. మాకిరెడ్డి రాజబాబు(65), ఐడి నెంబర్ (32767527004) కుమార్తె సచివాలయం ఉద్యోగం చేస్తుందని పింఛనుతో పాటు రేషన్ కార్డు, చేయూత పథకం తొలగించారు. కోరుప్రోలు కొండయ్య (66), ఐడి నెంబర్(103868878)కు సెంటు భూమి కూడా లేదు. ఆయన పేరుతో 10.75 ఎకరాల భూమి ఉందని వెబ్ వెబ్ లాండ్లో నమోదు కావడంతో ప్రభుత్వం పథకాలు పూర్తిగా కోల్పోయాడు.స్పందన తో పాటు కలెక్టర్కు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. దీంతో విసిగి చెంది చివరికి న్యాయం స్థానాన్ని ఆశ్రయించేందుకు వారు సిద్ధపడుతున్నారు.

తోపుడుబండి, సామగ్రి ఇస్తున్న ఫౌండేషన్ సభ్యులు

'స్పందన' ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలోని గుడివాడ శివారు కొత్తపోలవరం గ్రామానికి చెందిన నమ్మి రమణమ్మ కుటుంబానికి స్పందన చేయూత ఫౌండేషన్ అండగా నిలిచింది. సోమవారం ఉదయం కొత్త పోలవరం గ్రామంలో పేద కుటుంబం జీవనోపాధికి తోపుడు బండి, ఇడ్లీ పాత్ర, గ్రెండర్‌ను మాజీ సర్పంచ్ నల్లపరాజు వెంకటరాజు, ఫౌండేషన్ సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పి.అనిల్ వర్మ, పి.అచ్చుత రామరాజు, పి.సూరపరాజు, సిహెచ్ సీతారత్నం, లక్ష్మీ, సిహెచ్ రూపాదేవి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-గొలుగొండ:చీడిగుమ్మల పంచాయతీలో ఈ నెల 10న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుందని వైసిపి మండల అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గణేష్ హాజరవుతారన్నారు. ఎంపిపి, జెడ్పిటిసి, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు.

రిటైర్డు ఉద్యోగులకు పెన్షన్ ఏదీ ?
- మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-నర్సీపట్నంరూరల్:రిటైర్డు ఉద్యోగులకు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ జమ చేయలేదని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదో తేదీ వస్తున్నా పింఛన్ ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్నప్పటికీ పెన్షనారులకు పెన్షన్ ఇవ్వకపోతే ఏ విధంగా చేసుకుంటారని ప్రశ్నించారు. ఏ ఆధారం లేని పెన్షన్ దారులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఉద్యోగస్తులకు జీతాలు సమయానికి ఇవ్వలేదన్నారు. రైతుల పంట ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడంతో సంక్రాంతి పండుగ ఏ విధంగా చేసుకుంటారని ప్రశ్నించారు. జగన్ పరిపాలనలో ఏ వర్గం ప్రజలు బాగు పడలేదన్నారు.

సమస్యలపై '108' ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : 108లో పనిచేస్తున్న వారికి గతంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ భద్రత కల్పించాలని పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఎపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే సమ్మె నోటీసు ఇచ్చారన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఈ నెల 15 తర్వాత ఏ రోజు నుంచైనా 108 ఉద్యోగులు సమ్మెకు దిగడం తప్పదని హెచ్చరించారు. ఎపి 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గారావు మాట్లాడుతూ ఇఎంటి, పైలెట్లకు ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలలో వెయిటేజీ మార్కులు కల్పించాలని కోరారు. ఎఐఎంఎస్ సంస్థ వచ్చిన తర్వాత తొలగించిన వారందరినీ తిరిగి నియమించాలన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలన్నారు. వాహనాల కండిషన్‌ను మెరుగుపరచాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఎం.సాయికుమార్, కోశాధికారి పరమేశ్వరరావు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న 108 ఉద్యోగులు

కాలుష్య నియంత్రణకు సహకరించండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా జివిఎంసి తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి సోమవారం మాదిరిగానే ప్రజా రవాణా అయిన ఆర్‌టిసిలో తన క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం స్పందన, డయల్ యువర్ మేయర్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విధులు ముగించుకొని ప్రజా రవాణాలోనే తన క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు.

ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేస్తున్న మేయర్

నుజ్జయిన కారు

తుప్పల్లోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి -రావికమతం:మండలంలో చినపాచిల ఎర్ర చెరువు సమీపంలో గుర్తు తెలియని డిజైన్ కారు తుప్పల్లోకి దూసుకుపోయింది. .కారు నంబరు ఏపీ 39 కెడి 775గా స్థానికులు గుర్తించారు. ఆ సమీప ప్రాంతంలో ఏ ఒక్కరూ లేరు. స్పీడ్, మద్యం సేవించి డ్రైవ్ చేయడంతోనే ఇటువంటి ప్రమాదాలు తరచూ ఎక్కువగా జరుగు తున్నాయని స్థానికులు తెలిపారు.

కార్పొరేట్ల దోపిడీ తీవ్రం

మాట్లాడుతున్న ఆశిష్ మిట్టల్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తిరోగమనం వైపు నడుస్తోందని, ప్రజలకు సౌకర్యాలు, హక్కులు కల్పించాల్సిన బాధ్యత నుంచి ప్రభుత్వాలు వైదొలిగాయని అఖిల భారత రైతు కూలీ సంఘం కేంద్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆశిష్ మిట్టల్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కార్పొరేట్ల దోపిడీ తీవ్రమైందని తెలిపారు. ఈ కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ప్రపంచ స్థాయిలో జరుగుతున్న పోరాటానికి మురికివాడల్లో నివసిస్తున్న ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. నివాస హక్కుల పోరాట దినం సందర్భంగా 'నివాస హక్కుల పోరాట దశ - దిశ'పై సోమవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సదస్సు జరిగింది. మురికివాడల నివాసుల సంక్షేమ సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు బాధ్యతల నుంచి వైదొలగి కార్పొరేట్ వ్యాపారాలకు దిగాయన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో భూములను కార్పొరేట్లకు అప్పజెబుతున్నారని తెలిపారు. పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకటలక్ష్మి, ఎంఎన్ఎస్ఎస్ నగర కన్వీనర్ ఈసారి లక్ష్మి సదస్సుకు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పిఒడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, హైకోర్టు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి వై.కొండయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఖైదీల విడుదల కమిటీ ప్రతినిధి కె.పద్మ, ఐఎపిఎల్ నాయకులు, న్యాయవాది ఎస్.చలం, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నిర్మల, దళిత విముక్తి కన్వీనర్ ఎస్‌వి.రమణ, పిఒడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఇందిర మాట్లాడారు. అరుణోదయ కళాకారులు నిర్వహించిన ఆట పాట ఉత్తేజపరిచాయి.

ముగ్గులు పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-నర్సీపట్నంరూరల్:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి, రెండవ విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు అయ్యన్నకు తగవు
ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్: మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు అయ్యన్న పాత్రుడు తమ నాయకులు, ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం తగదని స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ఈ మేరకు సోమవారం మీడియాకు వీడియోను విడుదల చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో దుర్మార్గ పాలన అందించారన్నారు. ఐదారు నెలల్లో ఎన్నికలు వస్తాయని భావించి ఆఖరి సమయంలో అన్న క్యాంటీన్లు పెట్టారన్నారు. ఉద్యోగాల గురించి మాట్లాడే అర్హత అయ్యన్న పాత్రుడుకు లేదన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చంద్రబాబు, అయ్యన్నపాత్రుడులు ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. నర్సీపట్నంలో 60 వేల నుండి 70 వేల ఇల్లు ఉన్నాయని ఎంతమందికి ఉద్యోగం ఇచ్చారని ప్రశ్నించారు. పెన్షన్ల గురించి మాట్లాడే అర్హత అయ్యన్నపాత్రుడు, చంద్రబాబులకు లేదని, తమ ప్రభుత్వం రూ.3000 వరకు పెంచుతుందని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేదని అయ్యన్న విమర్శిస్తున్నారని, బుద్ధిలేని మాటలు ఆడొద్దని వారిని అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఇటువంటి అబద్దాలు ఆడి అధికారంలో రావాలని చూస్తున్నారని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మసలు కోవాలన్నారు. జగనన్న ప్రభుత్వంలో తెలుగుదేశం నాయకులు కూడా పథకాలు అందుకుంటున్నారని తెలిపారు. మరో 30 సంవత్సరాలు జగన్ ముఖ్యమంత్రిగా ఉంటారని జోస్యం చెప్పారు.

మాకవరపాలెం:వైసిపి ప్రభుత్వంపై మాజీ మంత్రి అయ్యన్న చేస్తున్న ఆరోపణలు అర్థరహితం అని ఎంపీపీ సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు వాసు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అన్‌రాక్ కంపెనీలో ఎంత మందికి ఉద్యోగాలు ఇప్పించావో అయ్యన్న తెలుసుకుని మాట్లాడాలన్నారు. మెడికల్ కాలేజీ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తామరం పిఎసిఎస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, పెట్ల భద్రాచలం పాల్గొన్నారు.